# ప్రజా సమస్యలను పరిష్కరించే ప్రజాస్వామ్య వాదులను గెలిపించండి

**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి .ఊడుగుల లింగన్న**




తొర్రూరు, 30 జనవరి (ఇది కద నిజం): స్థానిక డివిజన్ కేంద్రంలో న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పార్టీ డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికలను నిర్వహిస్తా ఉన్నది .ఎన్నికల్లో మున్సిపాలిటీ పరిధిలో ప్రజా సమస్యలను పరిష్కరించే ప్రజాస్వామ్యవాదులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం గత ప్రభుత్వంలో మున్సిపాలిటీ పరిధిలో సమస్యలను తుంగలో తొక్కి వారి లాభాల కోసం సంపాదన కోసం పనిచేశారు .తప్ప ప్రజలకు ప్రజల అవసరాలకు ఎలాంటి ఉపయోగం లేదని వారు మండి పడ్డారు .గత ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చలేదు. మున్సిపాలిటీ పరిధిలో ఇచ్చినటువంటి హామీల లో భాగంగా సబ్ రిజిస్టర్ భవనాన్ని ఇంతవరకు నిర్మించలేదు, అంతేకాకుండా విద్యార్థులకు మేధావులకు యువకులకు ఉపయోగపడే గ్రంథాలయ భవనం మరియు నిధులను కేటాయించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య పనులలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా ఉంది అని అన్నారు .ప్రభుత్వ ఆసుపత్రిలో 100 పడకల గదుల నిర్మాణంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. అంతే కాకుండా ఎస్ టి ఓ మరియు ఫైర్ స్టేషన్, డ్రైనేజీ వ్యవస్థ రోడ్డు ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రోడ్డు విస్తరణ మరియు పబ్లిక్ టాయిలెట్లు ఇలాంటి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు అమలు చేయలేదని వారు అన్నారు. ప్రస్తుతం ఈ ఎన్నికలలోనైనా గతంలో ఇచ్చినటువంటి హామీలను ఇప్పుడు ఇచ్చినటువంటి హామీలను ఎవరైతే నిజాయితీగా సమస్యలను పరిష్కరిస్తారో వారినే ప్రజాస్వామిక వాదులను ప్రజలు ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు చిర్ర యాకయ్య,తండ సురేష్ , వెంకట్ స్వామి, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ సిద్ధాంతాలు ఆదర్శనియం



ఇనుగుర్తి, 30 జనవరి (ఇది కద నిజం): శాంతి అహింస సత్యాగ్రహం సిద్ధాంతాలతో భారత దేశానికి స్వాతంత్రం తెచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతిని ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ బైరు అశోక్ గౌడ్ మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలను సమాజంలో ప్రతి ఒక్కరు పాటించి, ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెడుపాక సుజాత యాకయ్య, ఉప సర్పంచ్ తుమ్మనపల్లి సతీష్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు శ్రీనివాస్ గౌడ్,గ్రామపంచాయతీ కార్యదర్శి గండు అనిల్ కుమార్, వార్డు సభ్యులు బైరు వెంకటేశ్వర్లు, నిడిగంటి చంద్రమౌళి, గ్రామస్తులు గుర్రం వెంకన్న, బింగి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ వర్ధంతిలో పాల్గొన్న వ్యాపార వర్గాలు ఘనంగా గాంధీజీ కి నివాళి



తొర్రూరు, 30 జనవరి (ఇది కద నిజం): జాతిపిత మాత్మ గాంధీ 78వ వర్ధంతి వేడుకలు శుక్రవారం పట్టణంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధుల వ్యాపారులు మహాత్మా గాంధీ విగ్రహానికి పుష్ప మాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరం పార్ధనలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత గణనీయమైనదని శాంతి మార్గంలే స్ఫూర్తిదాయకమని గాంధీజీ చూపిన మార్గంలో నడవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షుడు పెరుమాళ్ళ చక్రపాణి ప్రధాన కార్యదర్శి కోశాధికారి చిదురాల శ్రీనివాస్, ఇమ్మడి రాంబాబు, సదాశివ రావు నాగ శివప్రసాద్,రేగురి శ్రీనివాస్,భాస్కర్, పురుషోత్తం, ప్రకాష్, వివిధ వ్యాపార వర్గాల వారు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ సోనియా హరిలాల్ ఆధ్వర్యంలో 'స్వచ్ఛ' విప్లవం!

- మండలంలో ఆదర్శంగా నిలుస్తున్న పెద్ద నాగారం స్టేజి
- ప్రజాప్రతినిధులు, నాయకుల ఐక్యతతో గ్రామాభివృద్ధికి కొత్త ఊపిరి
- పరిశుభ్రతే పరమావధిగా 'మేము సైతం' అంటూ కదలిన పాలకవర్గం





నర్సింహులపేట, 30 జనవరి (ఇది కద నిజం): గ్రామమే దేశానికి పట్టుగొమ్మలు అనే నినాదాన్ని నిజం చేస్తూ, మండలంలోని పెద్ద నాగారం స్టేజి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు సర్పంచ్ భూక్యా సోనియా హరిలాల్. గ్రామాభివృద్ధి అనేది కేవలం నిధులపైనే కాకుండా, నాయకత్వ పటిమ మరియు ప్రజల భాగస్వామ్యంపై ఆధారపడి ఉంటుందని ఆమె నిరూపిస్తున్నారు. గ్రామంలో నిర్వహిస్తున్న స్వచ్ఛ-శుభ్రత' కార్యక్రమంలో భాగంగా చేపట్టిన 'మేము సైతం' శ్రమదానం గ్రామ రూపురేఖలను మారుస్తోంది. సర్పంచ్ సోనియా హరిలాల్ స్వయంగా రంగంలోకి దిగి పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తూ, పారిశుధ్య కార్మికులకు నైతిక బలాన్ని ఇస్తుండటం గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది.

**ఐకమత్యమే మహాబలం - నాయకుల మద్దతు:** ఈ అభివృద్ధి యజ్ఞంలో రాజకీయాలకు అతీతంగా ఊరు ఉమ్మడిగా కదలడం గ్రామ పురోభివృద్ధికి నిదర్శనం. మాజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి తన అనుభవాన్ని జోడించి గ్రామాభివృద్ధికి సూచనలు ఇస్తుండగా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీపాల్ రెడ్డి మరియు మధు తమ పూర్తి మద్దతును ప్రకటిస్తూ శ్రమదానంలో పాల్గొన్నారు. సర్పంచ్ సోనియా హరిలాల్ పర్యవేక్షణలో గ్రామ పాలకవర్గ సభ్యులందరూ కలిసికట్టుగా వీధుల శుభ్రత, మొక్కల పెంపకం మరియు మురుగు నీటి నివారణపై ప్రత్యేక దృష్టి సారించారు.

**సర్పంచ్ సంకల్పం- ప్రజల హర్షం:** ఈ సందర్భంగా సర్పంచ్ భూక్యా సోనియా హరిలాల్ మాట్లాడుతూ.. "పెద్ద నాగారం స్టేజిని మండలంలోనే నంబర్ వన్ గ్రామంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం. ఈ ప్రయాణంలో మాజీ సర్పంచ్ సోమిరెడ్డి శ్రీపాల్ రెడ్డి మధు మరియు పాలకవర్గ సభ్యులు అందిస్తున్న సహకారం మరువలేనిది" అని పేర్కొన్నారు. నాయకులందరూ కలిసి కాలువలు శుభ్రం చేయడం, వీధుల్లో చెత్తను తొలగించడం చూసి గ్రామస్తులు సర్పంచ్ పనితీరుపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

## వైస్ చైర్మన్ ఎస్సీ సామాజిక వర్గానికి ఇవ్వాలి

**హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్**

**రిజర్వేషన్ల ప్రాతిపదికగా సీటు కేటాయించాలి హ్యూమన్ రైట్స్ టీం సభ్యులు**





తొర్రూరు, 30 జనవరి (ఇది కద నిజం): శుక్రవారం స్థానిక మున్సిపల్ కేంద్రం మహబూబాబాద్ జిల్లా స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి క్యాంప్ ఆఫీసులో ఈరోజు హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్ టీం సభ్యులతో కలిసి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు మంగళ పెల్లి హుస్సేన్ మాట్లాడుతూ. రిజర్వేషన్ల ప్రాతిపదికగా కేటాయించిన సీట్లలో 16 వార్డులు ఉండగా జనరల్ మహిళలు 4 జనరల్ 3 బీసీ మూడు ఎస్టి మూడు జనరల్ మహిళ ఒకటి ఎస్సీ జనరల్ రెండు ఎస్సీ మహిళ ఒకటి కేటాయించడం జరిగింది కానీ ఆరో వార్డులో సుమారు 820 ఓట్లు పైగా ఎస్సీ మాదిగ కులానికి చెందినవి ఉండగా వారికి మాత్రమే సీటు కేటాయించాలని కోరారు కచ్చితంగా చేపిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ పల్లెర్ల రమేష్. మండల ప్రెసిడెంట్ కొండ్లె ఉమేష్. కమిటీ సభ్యులు శ్రీను. జిల్లా కమిటీ సభ్యులు గొల్లపల్లి మహేష్. తదితరులు పాల్గొన్నారు.

## ద పీపుల్స్ ఆఫ్ గాడ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మంగళగూడెం లో ఆదివారం నిరుపేదలకు, ఉచిత దుప్పట్ల పంపిణీ కార్యక్రమం



ఖమ్మం/మంగళగూడెం, 30 జనవరి (ఇది కద నిజం): సాధిన్ని వీరబాబు ఆనంద్ పాల్ ఆధ్వర్యంలో ద పీపుల్స్ ఆఫ్ గాడ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు జరుగుచున్నవి. ప్రతినెల సుమారు 60 మందికి ఒక పూట ఆకలి తీర్చే ఆహార పంపిణీ కార్యక్రమం. రోగులకు ఉచిత పండ్ల పంపిణీ కార్యక్రమం. చలికాలంలో నిరుపేదలైన వారికి ఉచిత దుప్పట్ల పంపిణీ కార్యక్రమం. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సేవా కార్యక్రమాలు ఈ ట్రస్ట్ ద్వారా జరుగుతున్నాయని తెలుపుటకు సంతోషిస్తున్నాను అంటూ సాధిన్ని వీరబాబు ఆనంద్ పాల్ అన్నారు. ఈ ట్రస్ట్ ద్వారా మరొకసారి మంగళగూడెం లో ఆదివారం నిరుపేదలైన వారికి ఉచిత దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేయబోతున్నందుకు సంతోషిస్తున్నాను అని, ఈ కార్యక్రమానికి దాతలు పున్నా రామారావు వెంకటలక్ష్మి మరియు వారి కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరెల్లి అప్పారావు, మంగళ గూడెం ప్రెసిడెంట్ మేకల సత్యనారాయణ, మంగళ గూడెం వైస్ ప్రెసిడెంట్ కన్నేటి అనిల్, ఒకటవ వార్డు మెంబర్ బాధ భాగ్య , రెండవ వార్డ్ మెంబర్ వేముల శీను, మరియు మంగళ గూడెం గ్రామ పెద్దలు పాల్గొనబోతున్నారు. కావున మంగళగూడెం ప్రజలందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని సభను జయప్రదం చేయవలసిందిగా ప్రేమతో ఆహ్వానం తెలియజేయుచున్నాను అంటూ వీరబాబు ఆనంద్ పాల్ పేర్కొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పూలమాల తో నివాళులు కోలన్ హన్మంత్ రెడ్డి




కుత్బుల్లాపూర్, 30 జనవరి (ఇది కద నిజం): జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని జీడిమెట్ల గ్రామం మెయిన్ రోడ్డు చౌరస్తా లో గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ సీనియర్ నాయకులు డిసిసి ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, ఏర్పాటుచేసిన మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన చేసిన కార్యక్రమాలు మరువలేనివని అన్నారు ఈ కార్యక్రమంలో అవిజ జేమ్స్. సిద్ధనోళ్ల సంజీవరెడ్డి. మైసి గారి శ్రీనివాస్. రంగయ్య. బాలప్ప. సుదర్శన్ రెడ్డి. బి దశరథ. కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పండరీరావ్. బి శ్రీనివాస్. శివ. ఎండి జాకీర్. సంతోష్ ముదిరాజ్. ఎండి లాయక్ బాయ్.డివిజన్ ప్రసిడెంట్ శ్రీధర్ రెడ్డి, డివిజన్ జనరల్ సెక్రెటరీ ద్వారాంపూడి నాగిరెడ్డి, హరి కిరణ్, కరణ్, రాజు చారి,సాయి, కాంగ్రెస్ నాయకులు కే సంతోష్ కుమార్. జీ ఆర్. లక్ష్మణ్ అనిల్.ఈ సత్యనారాయణ. దమ్మని ఆనంద్ కుమార్. జి అంజయ్య .ఆదిత్య. మహిళా సోదరీమణులు లక్ష్మి అయోధ్య నగర్ నాగరాణి, రేవతి, హేమలత, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జగద్గురు గీతా ఆశ్రమం లో బమ్మెర పోతన విగ్రహ ప్రతిష్ఠించిన జ్ఞాన చైతన్యా నంద స్వామీజీ



తొర్రూరు, 30 జనవరి (ఇది కద నిజం): మండల కేంద్రం లోని వెలికట్టే శివారు లోఉన్న శ్రీ జగద్గురు గీతా ఆశ్రమం ఇరువై వసంతాలు పూర్తి చేసుకొని 21వ సంవత్సరం లోకి అడుగు పెడుతున్న క్రమంలో శ్రీ మత్ భాగవతం ను రాసిన బమ్మెర పోతన విగ్రహాన్ని ప్రతిష్ఠించి మూడు రోజులు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించిన కార్యక్రమం లో భాగంగా శుక్రవారం రెండవ రోజు జ్ఞాన చైతన్యానంద స్వామీ జీ మాట్లాడుతూ శ్రీకృష్ణ పరమాత్ములు భగవద్గీతలో చెప్పిన విధం గా జీవ హింసను మానుకొని,అజ్ఞానాన్ని తొలగించుకొని ప్రతీ మానవుడు జ్ఞాన స్వరూపులై మానసిక ప్రశాంతతని పొందుతూ మనిషి యొక్క జీవితాన్ని కొనసాగిస్తూ ఉండాలని ,వారు తెలిపారు.ఈ కార్యక్రమం మూడు రోజుల్లో భాగంగా రెండవరోజు కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామీజీ లు చెప్పేటటువంటి మంచి సూక్తులను భక్తులు వింటూ శ్రీకృష్ణ పరమాత్ముని యొక్క లీలలు,విజయాలు,భగవద్గీత పైన వివిధ అంశాలను అందించారు.ఈ కార్యక్రమం లో వాడపల్లి.వెంకన్న,సతీష్,స్వామీజీ లు భక్తులు పాల్గొన్నారు.